విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

పొట్టి శ్రీరాములు త్యాగనిరతి చిరస్మరణీయం

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ అవతరణ మూలపురుషుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్థంతి సందర్భంగా శుక్రవారం కాకినాడ రామారావుపేట సీబీఎం స్కూల్-ఫెలోషిప్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, కాకినాడ సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి, కూడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, అయ్యరక కార్పొరేషన్ చైర్పర్సన్ ఆవాల రాజేశ్వరి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగనిరతి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, బీసీ కార్పొరేషన్ ఈడీ బి.శ్రీనివాస రావు, బీసీ సంక్షేమ అధికారిణి ఎస్.రాజేశ్వరి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి ఎ.విజయ శాంతి, కాకినాడ అర్బన్ తహసీల్దార్ పీవీ సీతాపతి రావు, గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు పెద్ది రత్నాజీ తదితర అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జెండర్ ఆధారిత హింసను విడనాడాలి

విశాలాంధ్ర - రాజోలు : జెండర్ ఆధారిత హింసను విడనాడాలని రాజోలు ఏపీఎం ఎస్తేరులీలా అన్నారు. రాజోలు మహిళ సమాఖ్య కార్యాలయం వద్ద జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమం నవంబర్ 25 నుంచి డిసెంబర్ 22 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ చేపట్టిన అవగాహన కార్యక్రమ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో చైల్డ్ ఎడ్యుకేషన్ చైల్డ్ మ్యారేజ్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఎమ్మెస్ ఓబిలు, సఖినేటిపల్లి, మామిడికుదురు మండల సమాఖ్యల ఓబిలు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం పంచాయతీ కొత్తచెరువు ఏరియాలో ఎంపీ చింతా అనురాధ సమకూర్చిన రూ.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక సర్పంచ్, సర్పంచ్ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాళ్ళ నరసియమ్మ రవి వైసిపి రైతు విభాగం మండల అధ్యక్షుడు చిక్కం బాలయ్య, వైఎస్సార్ సిపి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల హనుమంత శ్రీనివాసరావు (అంబికా శ్రీను), నాయకులు గొడి అదిలక్ష్మి దుర్గారావు, కొట్టచెరువు గ్రామ పెద్దలు, నల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీకి మారుపేరు నూకరాజు

విశాలాంధ్ర - జగ్గంపేట : పెంకు పరిశ్రమ పారిశ్రామిక వేత్తగా, రాజకీయ నాయకునిగా, నీతి, నిజాయితీ గల వ్యక్తిగా కీ.శే. ఒమ్మి నూకరాజు పేరొందారని ప్రముఖ విద్యావేత్త, వైసిపి నేత ఒమ్మి రఘురామ్ అన్నారు. నూకరాజు 82వ జయంతి పురస్కరించుకుని ఆయన మనువడు కొయ్యాన రోహిత్ యాదవ్ ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాలలో రఘురామ్ ప్రసంగించారు. ముందుగా నూక రాజు స్వగృహంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నూకరాజు మనుమరాలు లక్ష్మీతేజస్వి జగ్గంపేట ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. జగ్గంపేట భవిత స్కూల్లో పిల్లలకు బ్రెడ్, బిస్కెట్స్, చాక్లెట్స్, యాపిల్స్ అందించి, పేదలకు అన్నదానం చేసారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ తాను నూకరాజు కుమారుడిని కావడం నా అదృష్టం అని, ఆయన తమ జీవితానికి చక్కటి బాట చూపించా రన్నారు. ఆయన స్ఫూర్తితోనే విలువలు గల రాజకీయాలు చేస్తూ, సమాజంలో ఉన్నతంగా బ్రతుకు తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజు, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొట్టు శివ తదితరులు పాల్గొన్నారు.

మాట ఇచ్చి మడం తిప్పిన జగన్

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తను ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్రమంతా పాదయాత్ర చేస్తున్న తరుణంలో అంగన్వాడీ కార్య కర్తలు జగన్మోహన్ రెడ్డిని తమకు న్యాయం చేయాలని కోరగా తెలంగాణ ప్రభుత్వం కన్నా వెయ్యి రూపాయలు జీతం ఎక్కువ ఇస్తాను అని మాట ఇచ్చి మడం తిప్పిన నాయకుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ప్రభాకర్(బాబి) పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేటు సమీపంలో ఉన్న ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీల 4వ రోజు నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి తెలుగుదేశం త్వరలో రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని అప్పుడు అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం చేస్తామని అంగన్వాడీ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సమ్మెలో పెద్ద ఎత్తున అంగన్వాడి కార్యకర్తలు, సిఐటియు నాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు తొలగింపు

విశాలాంధ్ర - ఆలమూరు : అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మె బాట పట్టిన నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకోవాలని ఉన్నతాధి కారుల సూచనలతో సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం ఆలమూరు మండ లంలోని 24 గ్రామ సచివాల యాల పరిధిలో ఉన్న పరిసర ప్రాంతాల్లోని 76 కేంద్రాలలోని అంగన్వాడి కార్యకర్తలకు సచివాలయ సిబ్బంది ఫోన్ చేసి తమకు తాళాలు అప్పగించాలని కోరారు. యూనియన్ పెద్దలు తమకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వనందున తాళాలు ఇచ్చే ప్రసక్తే లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు తేల్చిచెప్పడంతో రెవిన్యూ సిబ్బంది సహకారంతో అంగన్‌వాడీ కేంద్రాలకు ఉన్న తాళాలను సచివాలయ సిబ్బంది పగులగొట్టి మరో తాళం వేశారు. . ప్రభుత్వ తీరు పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బ్యాడ్మింటన్ పోటీల విజేత జగ్గంపేట జట్టు

విశాలాంధ్ర - గండేపల్లి : గత పది రోజులుగా సర్వేజనా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నారు. గండేపల్లి ఎస్సై గణేష్ కుమార్ ప్రారంభించిన ఈ పోటీలకు నియోజవర్గంలో పలు గ్రామాల నుంచి సుమారు 25 జట్లు పాల్గొనగా ఫైనల్ పోటీలు గురువారం రాత్రి జగ్గంపేట మల్లేపల్లి జట్ల మధ్య హెూరాహెూరీగా జరిగాయి. ఈ పోటీల్లో జగ్గంపేట జట్టు మొదటి స్థానంలో నిలవగా రెండవ స్థానంలో మల్లేపల్లి నిలిచింది. విజేతలకు కె. తాతాజీ, పి. బుజ్జి 2వ స్థానంలో నిలిచిన పోతుల వెంకటరమేష్,గుండు నరేంద్రలకు మల్లేపల్లి సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు, ఉప సర్పంచ్ దొమ్మ శీను చేతుల మీదగా మొదటి బహుమతి 3000 రూపాయలు సీల్డ్, రెండో బహుమతి రూ.1500, షీల్డు విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బత్తుల వీరబాబు, పోతుల దుర్గాప్రసాద్, పిల్లా సత్తిబాబు, పోతుల అర్జున్, జాజిమొగ్గల సత్యనారాయణతో పాటు యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తపాలా ఉద్యోగుల సమ్మె విజయవంతం చేయండి

విశాలాంధ్ర - అమలాపురం : గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెను గడచిన మూడు రోజులుగా చేస్తున్నారని, వారి సమ్మెకు తోడ్పాటును ఇచ్చేందుకు వామపక్ష, ప్రజాసంఘాలు సిద్ధంగా ఉన్నాయని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏఐటీయూసి అధ్యక్షులు కె. సత్తిబాబు పిలుపునిచ్చారు. జీడీస్ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. గత ప్రభుత్వాలు గ్రామీణ తపాలా ఉద్యోగుల జాతీయ సంఘంతో చేసుకున్న ఒప్పందాలు అమలు చేయక దగా చేశాయన్నారు. నేటి నరేంద్ర మోడీ ప్రభుత్వం సమ్మెలో అంశాన్ని సావధానంగా పరిశీలించకుండా సమ్మెను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నాలు చేయడం గ్రామీణ ప్రజల అవసరాలపై గొడ్డలి పెట్టని పేర్కొన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేసే ఒక పెద్ద యంత్రాంగమని ఆ యా ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు అందిస్తున్నారని అయితే ఆ పనిని మరింత సక్రమంగా చేయడానికి కేవలం మూడు గంటలు సమయం చాలదని ఎనిమిది గంటలు పని దినంగా మార్చాలని వారు అభ్యర్థిస్తున్నారని న్నారు. ఇందులో ప్రజా ప్రయోజనం ఇమిడి ఉన్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ తపాలా ఉద్యోగుల డిమాండ్‌ను ప్రజా అవసరంతో ముడిపడిన అంశంగా గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

సాబ్జీ మృతికి పలువురి సంతాపం

విశాలాంధ్ర - మండపేట : రోడ్డు ప్రమాదానికి గురై దుర్మరణం పాలైన ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మరణం పట్ల షేక్ అండ్ షేక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా తన సంతాపాన్ని తెలియజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు సమీపానికి వచ్చేసరికి ఆయన కారు ప్రమాదానికి గురైందన్నారు. ఆయన ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమని దిగ్భ్రాంతి చెందారు. టీచర్‌గా మొదలైన ఆయన ప్రస్థానం అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్సీగా సేవలందిస్తూనే ప్రమాదం రూపంలో మృత్యువాత పడడం బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తోట త్రిమూర్తులు సంతాపం

ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతిపట్ల శాశన మండలి సభ్యులు తోట త్రిమూర్తులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. టీచర్ల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేసారన్నారు. షేక్ సాబ్జీ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఏలూరు మండలం మాదేపల్లి ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంటుగా పని చేస్తూ.. ఇంకా ఐదేళ్ల సర్వీసు మిగిలి ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేసి 2019 ఫిబ్రవరిలో సీపీఎస్ రద్దు కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏలూరు నుంచి విజయవాడ వరకు నిర్వహించిన పాదయాత్రకు నాయకత్వం వహించారని ఆయన తెలిపారు. 2019 ఫిబ్రవరిలో సీపీఎస్ రద్దు కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏలూరు నుంచి విజయవాడ వరకు నిర్వహించిన పాదయాత్రకు నాయకత్వం వహించారని ఆయన వివరించారు.

టీచర్స్ ఎమ్మెల్సీ ఎస్కే సాబ్జి దుర్మరణం

పలువురి సంతాపం

విశాలాంధ్ర-దేవరపల్లి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎస్. సాబ్జి ఆకివీడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆకివీడులో అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న ఆందోళనలకు మద్దతు తెలిపి తిరిగి కారులో వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. గాయాలు పాలైన సాబ్జిని ఆసుపత్రి తీసుకెళుతుండగా మధ్యలోనే మృతి చెందారు. ఎమ్మెల్సీ సాబ్జిది దేవరపల్లి మండలం ధూమంతునిగూడెం స్వగ్రామం. దేవరపల్లి హైస్కూల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించారు. ఉపాధ్యాయునిగా పనిచేస్తూ యుటిఎఫ్ కార్యకలాపాలు నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడిగా కూడా ఆయన పనిచేశారు. ఆయన మృతి పట్ల ఉపాధ్యాయుడు హుస్సే శంకరుడు, మాధవరపు లక్ష్మీనారాయణ, మాధవరపు నాగేశ్వరరావు, హెచ్ఎం బి. శ్రీలక్ష్మి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పప్పు వెంకట రామారావు, బండి సూర్యప్రకాశరావు, ఎల్లమాటి సత్యనారాయణ, ఈడుపుగంటి నాగేశ్వరరావు, ఆచంట సుభాష్ చంద్రబోస్, కేశిరాజు సీతారామయ్య, గద్దె కృష్ణారావు సంతాపం వ్యక్తం చేశారు.

సిఐటియు సంతాపం : సీఐటీయూ నాయకులు ఎం.సుందర బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల నిరవధిక సమ్మె వద్ద మౌనం వహించి నివాళులర్పించారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక ఉద్యమ నాయకుడిగా ప్రజాప్రతినిధిగా వెన్నంటి ఉంటూ చట్ట సభల్లో మనందరి కోసం నినదించే విప్లవ మూర్తి మరణం కుటుంబ సభ్యులకే కాదు కార్మిక ప్రజాసంఘాల కు తీరనిలోటు అని అన్నారు.

ప్రజల వద్దకే పాలన జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర - నిడదవోలు : గత ప్రభుత్వ హయాంలో ప్రజల అవసరాల కోసం పాలనా కేంద్రాలైన ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, జగనన్న ప్రభుత్వంలో సచివా లయాల ఏర్పాటుతో ప్రజల వద్దకే పాలనను తీసుకు వచ్చిన ఘనత జగన్ సాధ్యమని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని పెండ్యాల గ్రామంలో రూ.40.00 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రన్ని శ్రీనివాస్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించేందుకే సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కారింకి అన్నవరం, మండలం వైసిపి అధ్యక్షులు అయినీడి పల్లారావు,ఎంపీపీ తిరుమల భాగ్యలక్ష్మి దుర్గారావు, రాష్ట్ర వైసీపీ కార్యవర్గ సభ్యులు ముళ్ళపూడి శ్రీనివాస చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కుమారుడు బాబు మృతి

విశాలాంధ్ర - కిర్లంపూడి : మాజీ మంత్రి దివంగత తోట రామస్వామి కుమారుడు తోట వెంకట సూర్యనారా యణమూర్తి (బాబు) (90) గురువారం కిర్లంపూడిలోని ఆయన నివాసంలో మృతి చెందారు. బాబు 1978 నుంచి జిల్లా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. 1978లో జగ్గంపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేశారు. తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు ఉపాధ్యక్షుడిగాను, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. ప్రస్తుతం పెద్దాపురం మహా రాణి కళాశాల పాలకవర్గ కోశాధికారిగా వ్యవహరిస్తున్నారు. బాబు మరణ వార్త తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, ఆయన నివాసానికి చేరుకుని కుమారుడు తోట రామస్వామి(బాబా)కు తీవ్ర ప్రగాఢ సంతాపను తెలియజేసి ఓదార్చారు. శుక్రవారం కిర్లంపూడి శ్మశాన వాటికలో బాబు అంత్యక్రియలు నిర్వహించారు.



కొండపోడు భూమి రైతులకు పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం కొండ పోడు భూమి రైతులకు శాశ్వత భూ హక్కు కల్పించారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం వైసీపీ మండల అధ్యక్షుడు పంచాది వీరబాబు ఆధ్వర్యంలో కొండపోడు భూమి రైతులకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దారు గోపాల కృష్ణ, గ్రామ సర్పంచ్ బొండి రాంబాబు, ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్, జడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి దొర బాబు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

నా యొక్క **ఆర్ 5895849** నెంబరు గల పాస్‌పోర్టును **డి.10-12-2023**న మా స్వగ్రామం నార్కెడిమిల్లి నుండి కట్టుంగ బంధువుల ఇంటికి ఉపాధి రీత్యా వెళదామని నార్కెడిమిల్లి సెంటరుకు బైక్‌పై ట్రావెల్ చేస్తూ వచ్చే సరికి నా ఒరిజినల్ పాస్‌పోర్టు ఉన్న బ్యాగ్ పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రసుకు తెలుపగలరు.

పాతూరి సురేష్, తండ్రి స్వామి,
నార్కెడిమిల్లి. ఆత్రేయపురం మండలం,
డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్ : 96030 73136

పాశర్లపూడి పంట పొలాల్లో ఓఎన్‌జీసీ గ్యాస్ లీక్

విశాలాంధ్ర - మామిడికుదురు : మండల పరిధిలోని పాసర్లపూడి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం పంట పొలాల్లో గ్యాస్ లీకేజీ కావడంతో రైతులు స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పాసార్లపూడి గ్రామంలో 43వ నెంబర్ భావి నుండి నగరం జిసిఎస్‌కు అనుసంధానంగా ఉన్న పైప్లైన్‌లో లీకేజీ జరిగినట్లు గుర్తించిన స్థానికులు వెంటనే నగరం ఓఎన్జీసీకి సమాచారం అందించారు. ప్రస్తుతం ఈ పైపు లైన్ నుండి ఎటువంటి గ్యాస్ సరఫరా కాకపోవడంతో అప్రమత్తమైన అధికారులు వెంటనే స్పందించి లీకేజీ అరికట్టారు. 43వ నెంబరు బావికి సంబంధించి టెస్టింగ్ పనులు చేస్తుండడంతో లీకేజీ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఓఎన్జిసికి చెందిన ఇన్స్టాలేషన్ మేనేజర్ శివకుమార్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని లీకేజీ ఆదుపుచేసి పరిస్థితిని చక్కదిద్దారు. కుసుమ అప్పారావు అనే రైతుకు సంబంధించిన పంట పొలంలో లీకేజ్ జరగడంతో ఇంతకుముందే కోత కోసిన వరి పనలపై ఉండడంతో కొంతమేర నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

కొత్తపల్లి ముత్యాలమ్మ చెరువు కబ్జా

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : పల్లెలకు చెరువులు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణ కల్పిస్తాయి. అలాంటి చెరువులు కబ్జాదారుల కళ్ళల్లో పడడంతో కబ్జాకు గురై చెరువులు అంతరించి పోతున్నాయి. పట్టించుకోవలసిన అధికారులు పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో తూలుతున్నారు. కొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద ఉన్న చెరువు కొంతమంది వ్యక్తులు మట్టితో కప్పేసి దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ ప్రజలు అన్యాయంగా చెరువును కప్పేస్తున్నారని నిలదీసినా కబ్జాదారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇలా గ్రామాలలో ఉన్న చెరువులను కబ్జాలు పాలైతే వేసవ సమయంలో పశువులు నీటి ఎద్దడి ఎదుర్కోవలసి వస్తుంది. గ్రామాలలో ఉన్న చెరువులను అభివృద్ధి చేయాలని కోర్టులు తెలుపుతున్న స్థానిక నాయకులు అధికారులు పట్టించుకోక పోవడంతో చెరువులు కబ్జాలు పాలవుతున్నాయి. ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న చెరువును ఇష్టారాజ్యంగా ఆక్రమించేస్తుంటే ఊరుకునేది లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తును వీడి కబ్జాకు గురవుతున్న చెరువులు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

గుడ్ సీడ్ సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : పేద ప్రజల విద్య వైద్యంతో పాటు పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయమని అమలాపురం ఆర్‌డిఓ జి కేశవ వర్ధన్ రెడ్డి ప్రశంసించారు. చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటలో శుక్రవారం గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు కుంచే రమణారావు అధ్యక్షతన గుడ్ సీడ్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించి పేద మహిళలకు కుట్టు మిషన్ లు వికలాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. తల్లిదండ్రుల్ని కోల్పోయిన అనాథలకు నిరుపేదలకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు,పేద విద్యార్థులకు ప్రోత్సాహకాలను ఆర్‌డిఓ కేశవ వర్ధన్ రెడ్డి, తహశీల్దార్ జె వెంకటేశ్వరి చేతుల మీదుగా రమణారావు లబ్దిదారులకు అందజేసి సామాజిక సేవ కార్యకర్తలను రమణారావు సత్కరించారు. ఆర్‌డిఓ కేశవవర్ధన రెడ్డి మాట్లాడుతూ తాను సంపాదించిన సంపాదనలో కొంత పేదలకు సహాయం చేసేందుకు రమణారావు గుడ్ సీడ్ ఫౌండేషన్ స్థాపించి సాయం అందించడం అభినందనీయం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

పవన్ ఆశయాలకు స్పందించి ... రాజకీయాలపై ఆసక్తి

విశాలాంధ్ర-కొవ్వూరు : ఆయన ఒక సీనియర్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్. మరొకవైపు న్యాయవాది. ఇలా తన వృత్తిలో ప్రతిభకనపరుస్తూ.. ముందుకు వెళుతున్న వేళ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి రావడంతో ఆయన ఆశయాలకు స్పందించి తాను కూడా రాజకీయాల్లోకి వెళ్లి నిజాయితీగా సేవలందించాలని ఉద్దేశానికి వచ్చారు. ఆయన పేరు తోర్లపాటి శీతల్. ఈ నేపథ్యలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఉద్యమాలకు మరింత ఊపిరి పోసే విధంగా న్యాయ శాస్త్రాన్ని కూడా పూర్తిచేసి అడ్వకేట్ గా కొనసాగుతూ అంబేద్కర్ సూచన మేరకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని, తద్వారానే నమ్ముకున్న ప్రజలకు పేదలకు న్యాయం చేయగలమని నమ్మి పవన్ కళ్యాణ్ యువతకు ప్రాధాన్యత ఇస్తాను అవినీతినిపారదొలతాను అన్న పిలుపును అంది పుచ్చుకుని గత ఏడాది 2022లో నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరి రిజర్వుడ్ నియోజకవర్గమైన కొవ్వూరులో ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తూ చురుకుగా పార్టీలో దూసుకుపోతున్నాడు. శీతల్ తన మరణానంతరం శరీర అవయవాలు భారత ప్రభుత్వానికి దానం చేసి ఆదర్శంగా నిలవాలనుకుంటున్నారు. హార్వెస్ట్ బైబిల్ యూనివర్సిటీ కాలిఫోర్నియా ద్వారా సేవ రంగంలో గౌరవ డాక్టరేట్ , గ్లోబల్ ఆర్ట్స్ అకాడమీ అమెరికా ద్వారా నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం హైదరాబాద్ నుండి విశిష్ట సేవ రత్న, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గా ఎన్నో అవార్డులు అందుకున్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీకి నిధులు మంజూరు చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్ డిమాండ్

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం ఎర్నగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీకి నిధులు మంజూరు చేయా లని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చింతలపూడి సునీల్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గవర్న మెంట్ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశారని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత జూనియర్ కాలేజీలను గాలికి వదిలేసారని అన్నారు. సుమారుగా 10 గ్రూపులకు రెండు తరగతి గదుల్లోని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, కనీసం వీటికి నిధులు మంజూరు చేయకపోవడం ఘోరమని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక జూనియర్ కాలేజీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం మరియు వీడి జూనియర్ కాలేజీకి సొంత భవనాలకు నిధులు మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ సురేష్ చినబాబు, పి. వంశీ, దిలీప్, మురళి, జై లోహిత్ కుమార్, ఆర్. శివ మహేష్, వి. గౌతమి, ఎం. స్వర్ణ, ఎం. వసంత, ఎస్కే అమీనా, పి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

విశాలాంధ్ర-దేవరపల్లి: విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చి విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. దేవరపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలు, కొన్ని పత్రికలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న మంచి పనులను విమర్శించటమే పనిగా పెట్టుకున్నాయని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ట్యాబులు అందిస్తున్నామని దీనిని ప్రతిపక్ష పార్టీలు వక్రీకరిస్తున్నాయని అన్నారు. బడుగు, బలహీన, ఎస్సీ మైనార్టీ వర్గాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబులు అందిస్తున్నామని ఆయన తెలిపారు. కేవలం ప్రతిపక్షాలు ఓర్వలేక తమ ప్రభుత్వంపై బురద జరుగుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ జి జనార్ధన రావు దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు, గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చాగల్లు : ప్రభుత్వ ప్రోత్సాహకాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధనశాఖ ఉపసంచాలకులు డాక్టర్ జి. రాధాకృష్ణ అన్నారు. మండలంలో కలవలపల్లి పశు వైద్యశాలలో గురువారం పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన, ఉచిత పశువైద్యశిబిరం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ ఆకుల లక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాధాకృష్ణ మాట్లా డుతూ పాడిరైతులకు ఇంటి ముగింటికే పశువైద్యసేవలు అందిస్తున్నామని అన్నారు. కలవలపల్లి సొసైటీ అధ్యక్షులు గూడపాటి శివ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంతో పాటు పశు పోషణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాడి రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. ఈ ప్రదర్శనలో చుట్టు పక్కల గ్రామల నుండి 55 లేగదూడలు పాల్గొన్నాయి. అనంతరం నిర్వహించిన పశువైద్యశిబిరంలో పశువులకు గర్భకోశవ్యాధికి వైద్యసేవలు అందించారు. కలవలపల్లి సొసైటీ సహకారంతో మినరల్ మిక్చర్‌ను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి అధికారి జి. ఏసురత్నం,సహాయ సంచాలకులు ఎ.వెంకటరెడ్డి,పశువైద్యాధికారి ఎంఎం రాజేష్,ఎంపీటీసీ ముళ్లపూడి గంగా భవానీ, ఉపసర్పంచ్ కొండేపాటి హరినాద్, సిబ్బంది రాజశేఖర్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం

విశాలాంధ్ర - గోపాలపురం : ఆనాటి తెలంగాణ ప్రభుత్వం కంటే అదనపు జీతం ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మడం తిప్పిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాల పురం నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు దుయ్యబట్టారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్వాడి కార్యకర్తల సమ్మె నాల్గవ రోజుకు చేరింది. శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన మద్దిపాటి వెంకటరాజు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించే అంగన్వాడీ కార్యకర్తల శ్రమను సుప్రీంకోర్టు గుర్తించిందని గుర్తు చేశారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హితవు పలికారు. కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తల అధ్యక్షురాలు ఎన్. రామలక్ష్మి, సంఘీభావం తెలిపిన వారిలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రంగల సత్యనారాయణ, కొర్లపాటి రాము, జేష్ట శ్రీధర్, మద్దిపాటి రమేష్, జేష్ట శ్రీనివాసరావు, భూ రెడ్డి వాసు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

తప్పుడు సమాచారమిచ్చిన ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - రౌతులపూడి : రౌతులపూడి మండల కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక రాజ్యాంగ విరుద్ధమని గిరిజన హక్కుల సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి ఆనంద పాల్ అన్నారు. రాజ్యాంగ బద్ధంగా క్రిస్టియన్ మైనారిటీలకు గాని లేదా ఇతర మైనార్టీలకు గాని చెందవలసిన మండల కో ఆప్షన్ సభ్యులు పదవి నియమ నిబంధనలను తుంగలో తొక్కి బీసీడీ(కొప్పుల వెలమ) కులానికి చెందిన వారికి కేటాయించడం అన్యాయమని దుయ్యబట్టారు. చింతకాయల వీర వెంకట సత్యనారాయణ కుల ధ్రువీకరణ వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా తాను కోరగా రౌతులపూడి ఎంపీడీవో ఎం.గోవిందు ఇవ్వలేదని విమర్శించారు. దీని విషయమై రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ను సంప్రదించానని ఆయన ఆదేశించిన తర్వాత మాత్రమే నాకు వివరాలను పోస్టు ద్వారా పంపించారని విచారం వ్యక్తం చేశారు. సమాచారం కోరగా జాప్యం చేయబడటం చట్టధిక్కరమే అవుతుందన్నారు. 2021వ సంవత్సరం సెప్టెంబర్ 22వ తేదీన జరిగిన మండల కో ఆప్షన్స్ సభ్యులు ఎన్నికకు 2021వ సంవత్సరం జనవరి 30వ తేదీన మంజూరు చేసిన కుల ధ్రువీకరణను చూసి కూడా ఏవిధంగా పదవి కల్పించారని ప్రశ్నించారు. రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా పదవి నియామకాలు చేపట్టిన అధికారుల పైన ఎంపీడీవో ఎం. గోవింద్ పైన తగు చర్యలు తీసుకోవాలని, చింతకాయల వీర వెంకట సత్యనారాయణను కో ఆప్షన్ పదవి నుండి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ముదినేపల్లిలో అంగన్‌వాడీల వంటా-వార్పు

విశాలాంధ్ర-ముదినేపల్లి : అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోరుతూ చేపట్టిన సమ్మె 4వ రోజుకు చేరుకున్నాయి.

ఈ సందర్భంగా ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయ సమీపంలో సమ్మె శిబిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు వంటా-వార్పు చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కొడాలి వినోద్, వీరమల్లు నరసింహారావు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తుండగా ప్రభుత్వం సమస్య పరిష్కరించడానికి చొరవచూపకుండా మొండి వైఖరిని ప్రదర్శించడం శోచనీయమన్నారు. . అనంతరం తహసీల్దార్ కే. శ్రీనివాస్, ఎంపీడీవో పి.మల్లేశ్వరికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మినంపాడు సర్పంచ్ దారం సుధా, కంతేటి పద్మ, అంగన్వాడి ప్రతినిధులు సొంగా మణి, సూరపనేని అరుణ, బండి పద్మ, గూట్ల రిబ్కా, పి. భవాని, పి. రత్నతులసి, టి భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, జి. జ్యోతి, అంగనవాడి కార్యకర్తలు , సహాయకులు పాల్గొన్నారు.

దేవుని ప్రేమ గొప్పది

విశాలాంధ్ర- పెంటపాడు: దేవుని ప్రేమ గొప్పదని, దేవుడిని హృదయ పూర్వకంగా ఆరాధించి దేవుని దీవెనలు పొందాలని దైవజనురాలు పొట్ల స్వాతి అన్నారు. కె. పెంటపాడు గ్రామంలో కల్వరి మహిమ స్వస్థత శాల వద్ద క్రిస్మస్ వేడుక జరిగింది. ముఖ్య అతిథులుగా దైవజనులు తాడేపల్లిగూడెం బైబిల్ కాలేజీ డైరెక్టర్ రొక్కాల నాగ బుజ్జి , బైబిల్ కాలేజీ రిజిస్ట్రార్ ఆశీర్వాదంలు మాట్లాడుతూ దేవుని యందు భయభక్తులతో ఉండాలని అన్నారు.కె. పెంటపాడు ఎంపీటీసీ , వైకాపా నాయకులు పొట్ల ఏడుకొండలు నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. దైవజనురాలు మద్దుకూరి రోజా, స్థానిక సంఘ విశ్వాసులు క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించండి

విశాలాంధ్ర-కాళ్ల : మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలో రానున్న ఎన్నికల్లో తెదేపాను అధికారంలోకి తీసుకు రావాలని ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. బాబుతో నేను, ఇంటింటికి రాంబాబు, భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమంలో తన సొంత గ్రామమైన కాళ్లకూరులో పాల్గొన్నారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో హఠాన్మరణం పొందిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టో 6 గ్యారంటీలను వివరిస్తూ రానున్న కాలంలో తెలుగుదేశాన్ని అధికారంలో తీసుకురావాలని ఆయన కోరారు. గ్రామాల్లో నీటి సమస్య అధికంగా ఉందని 2018లో టిడిపి నిధులు ఇచ్చినా దాన్ని సద్వినియోగం చేసుకోలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేగేసిన సత్యనారాయణ రాజు, అద్దాల గణపతిరాజు, అద్దాల వెంకటరాజు, వేగేస్నా రామ్మూర్తి రాజు, దావులూరి కరుణమ్మ, ఐజయ్య, బుంగ దానియేలు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు జనసేన సంఘీభావం

విశాలాంధ్ర -భీమవరం: అంగన్వాడీ టీచర్స్ తమ సమస్యలపై చేస్తున్న సమ్మెకు జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికల పూడి గోవిందరావు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ల సమస్యలు ప్రభుత్వం గాలికి వదిలేసిందని రాన్నున రోజుల్లో బటన్ నొక్కే జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకర రవి, భీమవరం మండల అధ్యక్షులు మోకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-వీరవాసరం: సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక్కరేనని ఎఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, మండల కన్వీనర్ కడలి ధర్మారావు అన్నారు. మండలంలోని తోలేరు సచివాలయం పరిధిలో వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కన్వీనర్ ధర్మారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గత నాలుగున్నరేళ్లలో 99 శాతం పైగా అమలు చేశారని అన్నారు. జేసిఎస్ కన్వీనర్, మాజీ జడ్పీటిసి మానుకొండ ప్రదీప్ మాట్లాడుతూ పేదల అభివృద్దే వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఉప సర్పంచ్ బోగిరెడ్డి శ్రీను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన నూటికి నూరుశాతం అందించారన్నారు. పలువురు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అవినీతి అక్రమాలు లేని పరిపాలన చేస్తున్నారన్నారు. అనంతరం సచివాలయం పరిధిలో అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారుల సంఖ్యను ఎంత మేరకు లబ్ది పొందారో వివరిస్తూ బోర్డును, వైసీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు చుండూరి మూసలయ్య, ఎఎంసి డైరెక్టర్ లు మతల కాశీ, పొలమూరి బిల్ రాజు, సర్పంచ్ లు వీరవల్లి శ్రీనివాస్, చికిలే మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు రావాలని కొయ్యలగూడెం మానవతా శాఖ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పేర్కొన్నారు. మండలంలో అచ్యుతాపురం గ్రామపంచాయతీ పరిధి శ్రీరంగపట్నం గ్రామంలో మానికల నాగేశ్వరరావు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు కాలిపోవడంతో ఇంటిలోని నగదు, బంగారం, గృహపకరణాలు, దుస్తులు, మొత్తం కాలి బూడిద అవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న కొయ్యలగూడెం మానవతా సంస్థ సభ్యులు కట్టు బట్టలతో ఉన్న నాగేశ్వరరావు కుటుంబానికి 25 కేజీల బియ్యం, మూడు వేల రూపాయల నగదు అందజేశారు. అచ్చుతాపురం గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు కూడా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు బొమ్మ మోహనరావు, రామకృష్ణ, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, స్వామి, చంటి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నమూనాల సేకరణ

విశాలాంధ్ర-దెందులూరు: తుపాను కారణంగా దెబ్బతిన్న ధాన్యాన్ని కేంద్ర బృందం సభ్యులు శుక్రవారం దెందులూరులో పరిశీలించారు. రాశుల నుంచి ధాన్యం నమూనాలను సేకరించారు. కేంద్రం బృందంలోని ఐజీఎంఆర్ఎస్ఐసాంకేతిక అధికారి డాక్టర్ బాసంత, ఎఫ్సీఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ టి.వెంకట సారథి ఉండగా, జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలను తెరిపించిన అధికారులు

విశాలాంధ్ర-లింగపాలెం: అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు దిగడంతో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశం మేరకు ఎంపీడీవో ఆశీర్వాదం ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు కేంద్రాలను తెరిపించారు. కేంద్రాలకు ఉన్న తాళాలను పగలగొట్టి పిల్లలను కేంద్రాలకు తీసుకువచ్చారు. ఈ పిల్లలకు సమీపంలో ఉన్న పాఠశాలల్లో పౌష్టికాహారం పెట్టించారు. ఇదిలా ఉంటే అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది. బొబ్బిలి ఎమ్మెల్యే అంగన్వాడీల పట్ల చులకనగా మాట్లాడటానికి నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పలువురు తెదేపా నాయకులు పల్లి శ్రీను, యాళ్ల లీలా ప్రశాంతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ అంగన్వాడీ సిబ్బందికి మద్దతు తెలిపారు.

మరియ తల్లి ఆలయ ప్రతిష్ట

విశాలాంధ్ర-లింగపాలెం: అనపనేనివారిగూడెంలో ఆర్ సి ఎం పీఠాధిపతులు పొలిమేర జయరావ్ శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో నిర్మించిన మరియతల్లి ఆలయాన్ని ప్రతిష్టించారు. ఈ గ్రామంపై మరియ తల్లి కరుణ కటాక్షం ఉండాలని ఈయన ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు ఏసురత్నం సంఘ పెద్దలు రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాబ్జి మృతితో ఉపాధ్యాయుల దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-లింగపాలెం: ఎమ్మెల్సీ షేక్ సాబ్జి హఠాన్మరణం ఉపాధ్యాయ వర్గాల్లో దిగ్భ్రాంతికి గురి చేసింది. లింగపాలెం మండలంలోని ఉపాధ్యాయులు ఈయన మృతి చెందిన వార్తను తెలుసుకొని ఆయన నివాసానికి తరలి వెళ్లారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తున్న ఒక యోధుని మరణం కోలుకోలేనిదని వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈయన మరణ వార్త తెలుసుకొని ఉపాధ్యాయులు పాఠశాలల్లో మౌనం పాటించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈయన చరిత్రను వివరించారు. ఎందరికో ఆదర్శంగా ఉన్న సాబ్జి లేని లోటును తీర్చలేనిదని ఇటువంటి నాయకులు అరుదుగా ఉంటారని మండలంలోని ఉపాధ్యాయ సంఘం నాయకులు లక్ష్మణ్, చలపతి, కుటుంబరావు, నాగేశ్వరరావు, సతీష్ ,నగరం శ్రీను తదితరులు పేర్కొన్నారు. మృత్యు వార్త తెలుసుకున్న పలువురు ఉపాధ్యాయులు కంటతడి పెట్టారు.

అంగన్వాడీల సమ్మెకు బాబ్జి మద్దతు

విశాలాంధ్ర - పెంటపాడు: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై వ్యతిరేకంగా అంగన్వాడీలు సమ్మెకు పిలుపునివ్వడంతో తాడేపల్లి గూడెం నియోజకవర్గం తెదేపా ఇన్‌చార్జి వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) పెంటపాడులో అంగన్వాడీలు చేస్తున్న ధర్నాలో పాల్గొని వారికి సంఘీభావంగా మద్దతు తెలిపారు. వలవల బాబ్జి మాట్లాడుతూ,వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర ఏళ్ళు దాటినా అంగన్వాడీలను పట్టించుకోలేదని,2019 ఎలక్షన్‌కు ముందు అంగన్వాడీలు తన అక్క చెల్లెలు అంటూ, అధికారంలోకి రాగానే మీ స్థితి గతులు మార్చేస్తానని, తెలంగాణ కన్నా జీతం రూ.1000 ఎక్కువ ఇస్తానంటూ ముఖ్యమంత్రి జగన్ నమ్మబలికారని, అధికారంలోకి వచ్చాక మాత్రం అక్కా చెల్లెలు శత్రువులయ్యారని అన్నారు. ఈ ధర్నా లో తెదేపా నాయకులు కిలపర్తి వెంకట్రావు,దాసరి అప్పన్న, పోతుల అన్నవరం, గంధం సతీష్,నల్లమిల్లి గోపిరెడ్డి, ముప్పిడి రమేష్,పసలపూడి రాంబాబు, కొల్లూరి నాగరాజు, వల్లేపల్లి గోపాలకృష్ణ, పుట్ట రమేష్,పోతురాజు సత్యనారాయణ, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

సాబ్జీ మృతికి డిప్యూటీ సీఎం తీవ్ర దిగ్భ్రాంతి

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏలూరులో అంగన్వాడీల ఉద్యమంలో పాల్గొని భీమవరం వస్తూ మార్గం మధ్యలో ఉండి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై ఎమ్మెల్సీ షేక్ సాబ్జి శుక్రవారం మృతికి గురయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఎమ్మెల్సీ సాబ్జి మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యారు. ఆయన మృతి ఉపాధ్యాయ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. సాబ్జి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

అంగన్‌వాడి కార్యకర్తలకు జనసైనికుల మద్దతు

విశాలాంధ్ర-పెనుగొండ: పెనుగొండ పట్టణంలోని పార్కు వద్ద నాలుగు రోజులుగా తమ న్యాయమైన కోరికలు తీర్చాలంటూ నిరసన దీక్షలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు పెనుగొండ మండల జనసేన పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది దీంతో దీక్ష చేస్తున్న అంగన్వాడి హెల్పర్స్ సిబ్బందితో కలిసి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు కొండవీటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కాలంలో ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర ధరలు అనేక రెట్లు పెరిగాయి. కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

హామీని అమలు చేయమంటే తాళాలు బద్దలు కొడతానంటారా?

విశాలాంధ్ర-చాట్రాయి : 2019 ఎన్నికల ప్రచారంలో జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే అంగన్వాడీ కేంద్రాల తాళాలు బద్దలు కొట్టమని ప్రభుత్వం ఆదేశించడం అత్యంత దుర్మార్గమైన ఆలోచన అంటూ తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మండిపడ్డారు. గత నాలుగు రోజుల నుండి కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లకు ఆయన సంఘీభావం తెలియజేశారు. పిచ్చుకలపై బ్రహ్మాస్త్రాలు వేసిన చందంగా అంగన్వాడీలను భయపెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించాలి

విశాలాంధ్ర- భీమవరం: వివిధ శాఖల ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకుని, విధులలో మంచి సేవలు అందించాలని జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు అన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి ఛాంబర్‌లో ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి, ఉద్యోగుల నుండి అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కార్యాలయంలో గాని, వ్యక్తిగతంగా ఇబ్బందులు ఉంటే విధులు సరిగ్గా నిర్వహించలేరని, గ్రీవెన్స్ ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటే వారు స్వేచ్ఛగా పనిచేసి శాఖలకు మంచి పేరు తేగలరని ఆయన అన్నారు. శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో 03 దరఖాస్తులు అందాయన్నారు. గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకేపి అప్పా రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సాబ్జీ అకాల మరణానికి నివాళులు

విశాలాంధ్ర - చాగల్లు : సాబ్జి అకాల మరణానికి చింతిస్తూ చాగల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం సంతాప సభ నిర్వహించారు. పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది సబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొద్దిసేపు మౌనం పాటించారు.

జలజీవన్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-పెరవలి : మండలంలోని అజ్జరం గ్రామంలో జలజీవన్ పథకం ద్వారా పైప్ లైన్ ఏర్పాటుకు శుక్రవారం పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుధా భూషన్ ఉప సర్పంచ్ సురేష్ రెడ్డి అంజనీరింగ్ అసిస్టెంట్ సాయి, వాలంటీర్లు పాల్గొన్నారు.

17న ప్రత్యేక రేషన్ పంపిణీ

విశాలాంధ్ర - చాగల్లు : అనివార్య కారణాలతో రేషన్ తీసుకోలేని లబ్ధిదారులు ఆయా సచివాలయాల్లో ఈ నెల 17వ తేదీన నిర్వహించే ప్రత్యేక రేషన్ పంపిణీ నుంచి సద్వినియోగం చేసుకోవాలని చాగల్లు తహసీల్దార్ కె. రాజ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డుదారులు 17వ తేదీ మధ్యాహ్నం ఆయా సచివాలయాల్లో సరుకులను అందిస్తానన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులకు జనసేన అండ

విశాలాంధ్ర - పి గన్నవరం : పి గన్నవరం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద న్యాయ పరమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ నిరసన చేపడుతున్న అంగన్వాడీ ఉద్యోగులకు పి గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు శుక్రవారం అండగా నిలిచారు. ఈ మేరకు అంగన్వాడీ ఉద్యోగులకు మద్దతు తెలిపిన జనసేన పార్టీ నాయకులు వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు తమ వంతు పోరాటాన్ని సాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి మద్దా చంటిబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అన్నాబత్తుల అనుబాబు, యల్లమెల్లి చిట్టిబాబు అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై వారి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాధనాల జెడి, యల్లమెల్లి కృష్ణవేణి, ఆదిమూలం సూరయ్య కాపు, తాటికాయల శ్రీనివాస్, పోతు కాశి, సుంకర నందు, నేరేడుమిల్లి రఘు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ సెంటర్లో మోర్త ఆనందరావుకు చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది మంటలను ఆర్పేందుకు స్థానికులు పక్కనే ఉన్న కళాశాల విద్యార్థులు ప్రయత్నించినప్పటికీ మంటలను అదుపు చేయలేకపోయారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. కానీ అప్పటికే ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోయింది. తన కుమార్తె వివాహం కోసం దాచి ఉంచిన 1,50,000 వేల రూపాయలు, దుస్తులు, ఇంటి దస్తావేజులు, ఇతర సామాగ్రి కాలిపోవడంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

విశాలాంధ్ర-కొవ్వూరు : తెలుగు ప్రజల మనోభావాలను ఎలుగెత్తిచాటి, ఆత్మబలిదానంతో ఆంధ్ర రాష్ట్రం సాధించిన మహా మనిషి పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మద్దుల సోమరాజు అన్నారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా మెయిన్ రోడ్డు, కళ్యాణ మంటపం వద్ద పూల మాలలువేసి మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమ రాజు మాట్లాడుతూ అమరజీవి పేరిట స్మృతి వనం ఏర్పాటు చేయాలని,పొట్టి శ్రీరాములుకు భారత రత్న అవార్డు ఇవ్వాలని, అప్పుడే ఆయన త్యాగానికి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు మద్దుల సత్య నారాయణ, కార్యదర్శి నాళం శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు కొల్లేపర శ్రీను, నవ నిర్మాణ కమిటీ చైర్మన్ వలివేటి ప్రసాద్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కక్కిరాల సోమయ్య, వంకాయల శివ రామ కృష్ణ, పాలెపు రాజ్ కుమార్, కోట్ల రేవంత్, కాకి సూరిబాబు తది తరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర - సీతానగరం: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సింగవరం గ్రామ టిడిపి సర్పంచ్ అన్నారు. మండలంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద అంగన్వాడీల నాలుగో రోజు దీక్షకు మద్దతు తెలిపారు టిడిపికి చెందిన సింగవరం సర్పంచ్ సంగన చినపోసియ్య, పుక్కల శ్రీను. ఈ సందర్భంగా చిన పోసియ్య మాట్లాడుతూ సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీలకు 25వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే వారికి ప్రభుత్వ పథకాలను వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలలో అంగన్వాడీలు మాత్రమే సర్పంచులకు గౌరవం ఇచ్చేవారని అన్నారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డిమాండ్ల సాధనకై అంగన్వాడీలు మద్దతుగా తాము నిలబడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద వంట పాత్రల పంపిణీ

విశాలాంధ్ర - మామిడికుదురు : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందరూ వినియోగించుకోవాలని మామిడికుదురు ఎంపీపీ కుసుమ వనజ కుమారి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఈదరాడ గ్రామంలోని సిద్ధార్థ పేట, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా నాణ్యమైన వంట పాత్రల పంపిణీ కార్యక్రమం పేరెంట్ కమిటీ చైర్మన్ కుసుమ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుట్టుగుళ్ళ లక్ష్మీ రమేష్ బాబు, ఎంపిడివో కుసుమ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్ శ్రీరామ్, షబ్బీర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి పివిఆర్‌కె రాజు, పేరెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాగోలపల్లిలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర - తాళ్ళపూడి: ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరుడైన పొట్టి శ్రీరాములు వర్ధంతి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శ్రీరాములు చిత్ర పటం వద్ద విద్యార్థులు, ప్రధానో పాధ్యాయుడు దుర్గారావు నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్ర సాధనకు శ్రీరాములు చేసిన పోరాటాన్ని, ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కూడా ఇప్పటినుండే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని విద్యలో బాగా రాణించాలన్నారు.

షేక్ సాబ్జి మరణం ఉపాధ్యాయ సంఘాలకు తీరని లోటు

విశాలాంధ్ర - గోపాలపురం : ఉపాధ్యాయ సంఘాల తరఫున ఎమ్మెల్సీగా పనిచేస్తున్న షేక్ సాబ్జి ఆకస్మిక మరణం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు తీరనిలోటని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి చెక్ పోస్ట్ సెంటర్ మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు ఎమ్మెల్సీసాబ్జీ మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పలు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్థానిక చెక్‌పోస్టు సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ 30 ఏళ్ల పాటు ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి సాబ్జి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి శ్రీనివాసరావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి. ఉమాదేవి, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయినాథ్, యుటిఎఫ్ నాయకులు జాన్, జి.వెంకటేశ్వరరావు, ఏం. నాగేశ్వరరావు, జి. రామారావు, సీనియర్ యుటిఎఫ్ నాయకులు సిహెచ్ భాస్కరరావు, వెంకటరెడ్డి, ఎస్‌సిహెచ్ రత్న కుమారి, వెంకటలక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్ర నిర్వహణను అడ్డుకున్న తల్లులు

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి మండలం రామవరంలో అంగన్వాడీ కేంద్రం(కోడ్ 153) నిర్వహించడానికి వాలంటీర్, సచివాలయ సిబ్బంది సిద్ధపడగా పిల్లల తల్లులు అడ్డుకున్నారు.శుక్రవారం సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కేంద్రానికి చేరుకోగా అనుభవం లేని మీరు ఎలా పిల్లలను చూడగలరా అని ప్రశ్నించారు..పిల్లలు లేకుండా అంగన్వాడి కేంద్రం తెరిచి ఏమి చేస్తారని అంగన్వాడీలు వచ్చేవరకు పిల్లలను పంపమని మహిళలు తెగేసి చెప్పారు. పాతబడిన గృహాల్లో అంగన్వాడి కేంద్రాలు నిర్వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

గోతులు పూడ్చాలంటూ జనసేన పాదయాత్ర

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట - కాకినాడ ప్రధాన రహదారిలో గోతులు పూడ్చాలని డిమాండ్ చేస్తూ జనసేన పెద్దాపురం నియోజక వర్గ ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో నిరసన పాదయాత్ర నిర్వహించారు. శుక్రవారం సామర్లకోట మండలం వికేరాయపురం గ్రామ సరిహద్దులు మొదలు మాదవపట్నం గ్రామం వరకు ఆరు కిలోమీటర్ల మేర ఈ నిరసన పాదయాత్రను జనసేన పార్టీ నాయకులు నిర్వహించారు. రోడ్డుకు పడ్డ గుంతల కారణంగా వాహనాలు పాడవుతున్నట్టు చూపిస్తూ కారును తోస్తూ ఈ నిరసన ర్యాలిని నిర్వహించారు. పాదయాత్రలో వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ నినాదాలు ఇచ్చారు. పాదయాత్ర ముగింపు స్థలమైన మాధవపట్నం గ్రామ సెంటర్లో తుమ్మల బాబు మాట్లాడుతూ సామర్లకోట - కాకినాడ ప్రధాన రహదారిలో ప్రతిరోజు వేలాది సంఖ్యలో వాహనాల రాకపోకలు జరుగుతున్నా యన్నారు. గోతుల్లో పడి అనేకమంది ప్రయాణికులు, మహిళలు తీవ్రంగా గాయపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే సామర్లకోట కాకినాడ రహదారిలో గోతులు పూడ్చి సుఖవంతమైన ప్రయాణాలు ప్రజలకు అందించకుంటే జనసేన పార్టీ నుంచి ఆందోళనలు తీవ్రతరం చేయనున్నట్టు ఆయన హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పూర్వ తూర్పుగోదావరి జిల్లాల కార్యదర్శి పిట్టా జానకి రామారావు, పట్టణ అధ్యక్షులు సరోజ వాసు, పార్టీ నాయకులు మంచెం సాయిబాబు, సుంకర కృష్ణవేణి పెంకే వెంకటలక్ష్మి, జాన శ్రీను పిల్లి శ్రీను, అనుసూరి శ్రీను, పెంకే వెంకటేష్, పన్నీరు వెంకటేశ్వరరావు, పబ్బినీడి ఈశ్వరరావు, దాసు, శివ బాబు, పబ్బినీడి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు బోనం సాయిబాబా మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సాహించాలన్నారు. మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సాహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇటువంటి దివ్యాంగ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల నాయకులు కనుమూరి శ్రీనివాస రాజు, మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చా సాహెబ్, ఐఈఆర్ టీచర్లు అరుణ, జానకి, ఉపాధ్యాయులు ప్రసాద్, సురేష్, ఆఫీసు సిబ్బంది రాంబాబు, సిఆర్‌పిలు జాన్, సుధాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ సూర్యనారాయణపురంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి శివ మాట్లాడుతూ ఈ విగ్రహం కాకినాడలో సూర్యనారాయణపురంలో మొట్టమొదటిగా ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహం అని అటువంటి మహానుభావునికి నివాళులర్పించడం తమ అదృష్టమని తెలిపారు. భాష ప్రయోక్త రాష్ట్రాల ఏర్పాట్లు ఆ మహనీయుడు కృషి వలన ఆయన ఆత్మ త్యాగం వలన మాత్రమే ఏర్పడ్డాయని ఆయన పట్టుదలతో 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఈ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. ప్రపంచంలోనే పేరుగాంచిన ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన ఆ మహానుభావుడు దీక్ష పట్టుదల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తలాటం సత్య, సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ నాయకులు, ఆకుల శ్రీనివాస్ వాసిరెడ్డి సతీష్, దారం సతీష్ షమీర్, కసుమూర్, సాయి అజయ్ యాదవ్, మిర్యాల హైమావతి, చీకట్ల వాసు, మనోహర్, గుప్త తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : రాబోయే ఎన్నికల్లో వైసిపిని గెలిపించి హ్యాట్రిక్ గిఫ్ట్‌కు జగన్‌కు ఇవ్వాలని మాజీ మంత్రి, వైసీపీ నేత తోట నరసింహం పిలుపు నిచ్చారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో నరసింహంకు ఆయన అనుచరులు తొలుత స్వాగతం పలికారు. తదుపరి కాకినాడ రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత రెండు రోజుల క్రితం పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డిని నరసింహం కలిసిన అనంతరం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడంపై కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఉత్సాహంగా బాణా సంచాలు కాల్చి హడావిడి చేశారు. అనంతరం జగ్గంపేట శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాలులో పార్టీ నాయకులు అత్తులూరి సాయిబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నరసింహం మాట్లాడుతూ నవరత్న పథకాలను అందజేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జగన్‌ను మరో సారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని, నియోజకవర్గంలో మూడోవ సారి వైసిపిని గెలిపించి హ్యాట్రిక్ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహం తనయుడు రాంజీ, తామరాడ సర్పంచ్ తోట అయ్యన్న, వైసిపి నాయకులు గల్లా ఏడుకొండలు, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, తులా రాము, రామకుర్తి జగాలు, ఎస్ఎ గఫూర్, రావుల గణేష్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టం రద్దు చేయాలి

న్యాయవాదులు నిరసన

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజల స్థిరాస్తులకు నష్టం కలిగించే ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నెం.27/2023ను రద్దు చేయాలని న్యాయవాదులు నిరసన తెలియజేశారు. కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తింటి విశ్వేశ్వరరావు సారథ్యంలో న్యాయవాదులంతా బార్ అసోసియేషన్ ప్రాంగణం వద్ద ఫ్లెక్సీ బ్యానర్‌తో నిరసన తెలియజేశారు. ఈ యాక్ట్ వల్ల ప్రజలకు నష్టం జరుగుతుందని ప్రభుత్వం అక్టోబర్ 31, 2023 నుంచి అమలులోకి వచ్చిన ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భూ హక్కు చట్టం ప్రకారం ఎటువంటి అరహత అనుభవం లేని రాష్ట్ర ప్రభుత్వం చే నియమింపబడు ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ నమోదు చేసే హక్కు రిజిస్టర్‌లో ఒక్కసారి భూ హక్కు దారుడు పేరు నమోదు తరువాత ఈ భూములపై ఎవరూ కోర్టుకు వెళ్ళే అవకాశం ఉండదని, దీని వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, ఈ యాక్ట్ రద్దు గురించి న్యాయవాదులు చేస్తున్నటువంటి న్యాయపరమైన పోరాటములకు ప్రజలు సహకరించ వలసినదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చెక్కా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బద్రరావు, ట్రెజరర్ బహదూర్ షా, మహిళా కమిటీ మెంబర్ జి కళ్యాణి, మహిళా కార్యదర్శి సునీత తదితర న్యాయమూర్తులు పాల్గొన్నారు.